# అసమర్థుని భార్య!

–పురిజాల సుధాకర్

రుద్రాలిక కళ్ళు చింత నిప్పుల్లా వున్నాయ్.

అరుణిమ బుగ్గలపై పాకి మోము సంధ్యా సమయ అరుణబింబంలా అనిపిస్తోంది!

రక్తవర్ణంతో మెరిసిపడుతూన్న చీర!

అదే రంగు బ్లౌజు!

ఎర్రటి బొట్టు, ఎర్రని గాజులు, ఎర్రని పూలు!!

భద్రకాళి ప్రతిబింబంలా వుందామె.

ఆమెలో 'పగ' రగులుకుంటోంది.

పంతం పెరుగుతోంది.

అంతలోనే–

గోడ గడియారం తొమ్మిది గంటలు కొట్టింది.

తలుపు మీద దబదబా చప్పుడయ్యింది.

తలుపు తీసింది.

ఆఫీసర్ నల్లగా తుమ్మమొద్దులా వున్నాడు.

ఎద్దులా గదిలోకి వస్తూనే "డాళింగ్" అని నడుం పట్టుకున్నాడు.

గుప్పున 'విస్కీ' వాసన కొట్టింది.

ముక్కుపుటాలను మూసుకొని, నడుం మీది చేయిని మెల్లగా తొలగించింది.

పెరుగుతున్న ధరల దృష్ట్యా, రోజురోజుకీ పెరుగుతున్న సమస్యల దృష్ట్యా ఆఖరిగా తీసుకున్న నిర్ణయం ఇది!

విస్కీ బాటిల్ ఖాళీ చేసేశాడు ఆఫీసర్.

వెంటనే సిగరెట్ వెలిగించాడు.

పొగను రింగు రింగులుగా వదులుతూ రుద్రాలిక రూపాన్ని తనివితీర చూస్తున్నాడు.

అతని కళ్ళు మత్తుగా వున్నాయి.

"అందమైనదే" మరోసారి అనుకున్నాడు.

రుద్రాలికకు 'గతం' అవగతం అయ్యింది.

"మీరేనా నన్నిలా అడుగుతోంది"

"అవును"

"మనలాంటి వాళ్లని నీతిగా బతకనివ్వదీ సమాజం."

"అందుకని ఆ ఆఫీసర్‌కి లొంగిపొమ్మంటావా?"

"తప్పదు– మన అవసరాలలాంటివి"

"........."

"పెద్దమ్మాయి పెళ్ళి, రెండోవాడి చదువు, మూడో అమ్మాయి కనీస కోర్కెలు, ఊరంతా ఉన్న అప్పులు, అసలు వడ్డీలు... మూడేళ్లుగా పద్దులో ఉన్న నీ పుస్తెల తాడు... ఇలాంటి అవసరాలన్నీ తీరాలంటే..."

"తీరాలంటే?"

"ఒక్క రాత్రి"

"ఛీ"

## రా! వెళ్ళిపోదాం!

రా! వెళ్ళిపోదాం!
బతుకుతే, బతుకాల్నంటే
బతుకు విలువలన్నీ పక్కనపెట్టి
ఉట్టి మరుగొడ్డులా బతుకాలన్న
ఈ లోకం వద్దన్నాసరే!
రా! వెళ్ళిపోదాం!
బతుకు గోదారి వెన్నెల తీరాల్లో
చలం ప్రేమ పక్షుల్లా
స్వేచ్ఛగా బతుకుదాం
రా! వెళ్ళిపోదాం!
ఊపిరాడని ఉక్కపోస్తున్న
సమాజ గోడల్ని కూలదోసి
గజగజ వణికించే హిమఖండంలోనైనా
అందాల పెంగ్విన్ పక్షుల్లా
మంచు దుప్పటి కప్పుకొని
వెచ్చగా బతుకుదాం
రా! వెళ్ళిపోదాం!
క్షణంలోని ఆనందాలు
పట్టుకొందామన్నా దొరుకవు
ఎండిపోయిన బతుకుల్లో
నవవసంతాలు నింపడానికి
కాసేపయినా మౌక్తిక ఆనందం కోసం
గువ్వపిట్టల్లా పిచ్చుక గూళ్ళు కట్టుకొని
స్వేచ్ఛగా బతుకుదాం
రా! వెళ్ళిపోదాం!

–సబ్బని లక్ష్మీనారాయణ

"నిన్ను అడిగితే ఇంత అసహ్యించుకుంటావని తెలుసు. నాలాంటి అసమర్థుడికి భార్య కావడం నీ దురదృష్టం."

"........."

"మీరసలు మగాడేనా? ఏ మగాడైనా భార్యని ఎన్ని కష్టాల్లో వున్నా ఇలా అడుగుతాడా?"

"హరిశ్చంద్రుడు భార్యని అమ్ముకోలేదా?"

"శీలం అమ్ముకున్నాడా?"

అంతలో-

కుట్టు సెంటర్ నించి కమల, సుజాత రావడంతో బయటకు వెళ్ళిపోయాడు గుర్నాథం.

"అమ్మా బజార్లోకి పాండ్స్ మేజిక్ వచ్చిందే... పెద్ద డబ్బా 78 రూపాయలు, కొనమ్మా" సుజాత.

"ఏమ్మా అలా వున్నావ్?"

"మళ్లీ, నాన్న గారితో గొడవా?"

"శేషు గాడు ఫీజు కట్టమన్నాడా?" ప్రశ్నల వర్షం కురిపించింది కమల.

ఆర్థిక బాధలు, పాముల్లా బుసకొట్టే స్వార్థపరులు.

మధ్యతరగతి అంత ఛంధాలమైనది మరొకటి లేదు. ఆమె కళ్లలో అశ్రుబిందువులు.

"ఏం లేదమ్మా, కాస్త నలతగా వుంది" అంది కమలతో.

అంతలో-

ఒక స్థిర నిశ్చయం తీసుకుంది.

దాని పర్యవసానం ఈ ఆఫీసర్ గదిలో ప్రవేశం.

సిగరెట్ ఆఖరి దమ్ము గట్టిగా పీల్చి ఏష్ ట్రేలో పడేశాడు.

రుద్రాలిక గతంలోంచి వాస్తవంలోకి వచ్చింది.

"వంచనతోనే అనుకున్నది సాధించాలి" అనుకుం దామె.

"మా వారి ప్రమోషన్?"

"ఇదిగో రెడీగా నా దగ్గరే వుంది" కవర్ చూపాడు.

"ఏదీ చూడనీయండి"

ఇచ్చాడు.

గబగబా చదివి జాకెట్లో దాచేసింది.

"రా... గడుసుదానవే! ప్రమోషన్ కాగితం ముందే అందుకున్నావ్" తూలుతూ అన్నాడు.

అతని మాటల్ని బట్టి 'ప్రమోషన్' అన్నది ఒక సం సార స్త్రీ శీలాన్ని అపహరిస్తే గాని ఇవ్వడమని 'అర్థం' అయింది.

ఆఫీసర్ కౌగలించుకోబోయాడు.

గభాలున తోసేసింది.

"ఎంత పొగరు? నా సంగతి నీకు తెలీదులా వుంది."

"తెలుసు. నువ్వెంత మంది సంసార స్త్రీలని పాడు చేశావో అది కూడా తెలుసు."

"అయితే మర్యాదగా లొంగిపో"

"........."

"లొంగకపోతే నేను మనిషిని కాను"

"నువ్వు మనిషివనే అనుకుంటున్నావా?"

"రాస్కెల్ ముందు ఒప్పందం చేసుకొచ్చి, యాగీ చేస్తావా?" ఆమెని బెడ్ వద్దకి బరబరా లాక్కుపోయాడు కసాయిలా.

ఆమె వివస్త్ర కాబోతోంది.

అతనిలో 'పశుత్వం' విజృంభిస్తోంది.

ఆమెలో చైతన్యం వచ్చింది.

అతడు ఆకలిగొన్న పులి.

ఆమె 'విషం'గ్రక్కే భుజంగం!

పగచే రగులుకొంటున్న ఆమె గుండె మంటలు కళ్ళల్లో ప్రజ్వలిస్తున్నాయ్!

అతడు కసిబట్టిన కామపిశాచిలా వున్నాడు.

బలవంతంగా అయినా ఆమెని అనుభవించాలనే కాంక్ష అతనిది.

అధికారపు జులుంతో అబలల శీలాన్ని మంట గలిపే అలాంటి ఆఫీసర్‌కి తగిన బుద్ధి చెప్పాలనే 'ఆకాంక్ష' ఆమెది!

పులికి చిక్కిన 'మేక' కాదామె.

కవులు వర్ణించిన 'లతాంగి' కాదామె.

ఆమె-

శక్తి స్వరూపిణి!

అందుకే-

ఆ రాక్షసుడ్ని-

కర్కసంగా-

కసిదీరా-

బలంగా-

పీక నులిమి చంపింది!

పశుత్వం గల ఆఫీసర్ మహాకాయం కూలి పోయింది!

తలుపు తెరచి-

జడలు విరబోసుకునే-

పోలీస్ స్టేషన్ వైపు 'పరుగు' తీసిందామె.

■